

# మనం


తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శనివారం 03- 05 - 2025

4 పేజీలు




## డీసీసీబీ చైర్మన్ గా మర్రెడ్డి..!



### విశ్వసనీయత కు దక్కిన చోటు...

### ద్వారపూడి సర్పంచ్ గా విశేష సేవలు....

### పవన్ కు అత్యంత సన్నిహితులు...

**విజయవాడ మే 2 మనం ప్రతినిధి :** మండపేట నియోజక వర్గం ద్వారపూడి కి చెందిన మర్రెడ్డి శ్రీనివాసరావు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డీసీసీబీ చైర్మెన్ గా ప్రభుత్వం నియమించినట్లు తెలుస్తోంది. అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈయన ప్రస్తుతం పిఠాపురం, అనపర్తి నియోజకవర్గాలు జనసేన ఇన్ ఛార్జ్ గా వ్యవహరిస్తున్నారు.మృదు స్వభావి అయిన శ్రీనివాస్ గత కాంగ్రెస్ హయాంలో ద్వారపూడి సర్పంచ్ గా పనిచేశారు.వృత్తి పరంగా చార్టెడ్ అకౌంటెంట్ అయిన అయిన రాజకీయాల్లో రావడమే సర్పంచ్ గా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధికి నితినిజయితీ లతో పనిచేశారు.ప్రజారాజ్యం పార్టీ లో కీలక పాత్ర పోషించారు.

మెగాస్టార్ చిరంజీవి, నాగేంద్ర బాబు,పవన్ కళ్యాణ్ లకు ఆయన అత్యంత సన్నిహితుడు. నాగేంద్ర బాబు భార్యకు దగ్గరి బంధువు.

దీంతో జన సేనలో ఆయన కు తొలి నుండి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. పిఠాపురం ఎన్నికల్లో అన్ని తానై పవన్ విజయానికి తెర వెనుక కీలక పాత్ర పోషించారు.ఎన్నికల తరువాత ఆ నియోజక వర్గ జనసేన ఇన్ ఛార్జ్ గా అన్ని తానై అక్కడ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో అత్యంత ప్రతిష్టాత్మక మైన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ పదవి ఆయన్ను వరించింది. మండపేట నియోజక వర్గంకు చెందిన శ్రీనివాస్ ఎంపిక కావడంతో నియోజకవర్గంలో హర్షం వ్యక్తమవుతోంది. విశ్వసనీయతకు మారు పేరైన శ్రీనివాస్ ను పలువురు అభినంది స్తున్నారు.

# ప్రసాదం కౌంటర్లలో అక్రమాలు..?



- దసరా భవాని దీక్షలో కిరికిరి.
- సూత్రధారుడు జగన్.. నా..!
- బ్యాంక్ కు ప్రసాదాలకు కాంట్రాక్ట్
- అప్పగించే డీల్ కుదుర్చుకోవడంలో జగన్ ప్రధాన పాత్ర..?

**విజయవాడ మే 2 , మనం ప్రతినిధి :** అమ్మవారి ఆలయంలో అనేక అక్రమాలలో జగన్ పేరు వినిపిస్తూనే ఉంది లడ్డూ ప్రసాదాల కౌంటర్లలో ఈ జగన్ అనే వ్యక్తి దసరా ఉత్సవాలు భవాని దీక్షలు అప్పుడు ప్రసాదాల కౌంటర్ లో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వకపోగా తిరిగి వారిని బ్లాక్ మెయిల్ చేసిన సందర్భాలు ఉన్నాయని బాధిత ఉద్యోగులు బెదిరిపోతున్నారు.లడ్డు ప్రసాదాల కౌంటర్లలో ఉత్సవాల్లో జరిగే అవినీతి పై గతంలో పలువురుకు ఈ వో ల కు ఫిర్యాదులు వెళ్లాయి అయితే అప్పట్లో ఈవో సీసీగా ఉన్న వ్యక్తి జగన్ ను సదర ఆరోపణలపై చర్యలు చేపట్టకుండా నిరోధించే వారిని ప్రచారం ఉంది. తాజాగా ఈవో పే షి లోని ఒక వ్యక్తి జగన్కు అండగా నిలుస్తూ బ్యాంక్ కాంట్రాక్టు అందించేందుకు తన వంతు సహకారం అందిస్తున్నారని భారీగానే డీల్ కుదుర్చుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పలు అక్రమాలకు పాల్పడిన సిబ్బందిని ఈ బ్యాంకు కాంట్రాక్ట్ ద్వారా సదర సిబ్బందిని మళ్లీ 20 మందిని ప్రసాదాలు కౌంటర్లోకి తీసుకువచ్చి అవినీతికి పాల్పడేందుకు జగన్ ప్లాన్ చేస్తున్నాడని ప్రచారం నెలకొంది లడ్డూ ప్రసాదాల కౌంటర్లు బాధ్యత బ్యాంకుకు అందించేందుకు ఓ వ్యక్తి... ఈవో పేషీలో ఉన్న .. ఉద్యోగితో పైరవీలు మొదలుపెట్టి అందుకు అనుగుణంగా చేస్తానని డీల్ కుదుర్చుకున్నట్టుగా ఉద్యోగుల నుంచి వినవస్తున్న గత ఐదు సంవత్సరాలుగా ఈవో పేజీలో చక్రం తిప్పే ఉద్యోగి ఇప్పటికే అనేక కాంట్రాక్టులు తన బినామీ పేర్లతో చేస్తున్నారని కొంతమంది కాంట్రాక్టర్లు సహకరిస్తున్నారని జగన్ ఈ ఉద్యోగికి బినామీగా ఉన్నారని భ్రమరాంబ శిష్యుడిగా పేరుగాంచిన ఉద్యోగి ఇప్పుడు అమ్మవారి సన్నిధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే సింహాచలం దేవస్థానంలో అనేక అక్రమాలు వెలుగులోకి రాగా తాజాగా ఈ ప్రసాదాలు కౌంటర్లు వ్యవహారం జగన్ అక్రమాలకు చెక్ పడుతుందా లేక.. ఈవో పేషీలో గత ఐదు ఏళ్లుగా చక్రం తిప్పుతున్న ఉద్యోగి తన సహజ శైలిలో అక్రమాలను ప్రోత్సహిస్తూ ముందుకు వెళతారా... త్వరలోనే తేలనుంది.

# ప్రధాన మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికిన చంద్రబాబు నాయుడు



**గన్నవరం, మే 2, మనం బ్యూరో :** అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభించి తిరుగు ప్రయాణమైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం కార్యక్రమం ముగించుకుని శుక్రవారం సాయంత్రం భారత ప్రధానమంత్రి అమరావతి నుంచి హెలికాప్టర్లో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సాయంత్రం 06:07 గంటలకు చేరుకున్నారు. పార్టీ నాయకులు, అధికారులతో ముచ్చటించిన అనంతరం సాయంత్రం 06:44 గంటలకు భారత ప్రధాని ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి న్యూఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హెూంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ పీక్కి నాగేంద్ర, బిజెపి మాజీ విస్తారక్ పొనంగి సంతోష్ పవన్, కొవ్వూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మాట్ల వీరాంజనేయులు, బిజెపి సీనియర్ కార్యకర్త పెనుమాక శేషగిరిరావు, పశ్చిమగోదావరి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ ఐ శ్రీదేవి, పశ్చిమగోదావరి జిల్లా జనరల్ సెక్రెటరీ పులపర్తి వెంకటేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీలు అల్లూరి సాయి దుర్గరాజు, కోమటి రవికుమార్, జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్ కిషోర్, బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీలు నగరపాటి వెంకట సత్యనారాయణ, కోటప్రోలు నాగ వెంకట కృష్ణారావు, నడపన ధన భాస్కరరావు, కట్ట సత్యనారాయణ ప్రధానమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.

భారత ప్రధానమంత్రికి వీడ్కోలు పలికిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.

# వియత్నాం బౌద్ధ విశ్వవిద్యాలయంలో ఉత్సవ పూర్వకంగా బుద్ధ భగవానుని అవశేషాల ప్రతిష్ఠ





- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు, మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఘనంగా వేడుక
- గురువారం రాత్రి న్యూఢిల్లీ నుండి వియత్నాం ప్రదర్శనకు బుద్ధ భగవానుని అవశేషాలు తరలింపు కార్యక్రమం
- తమ పవిత్ర ప్రయాణం వియత్నాం చేరుకుందని, ఆ గౌరవం పొందినందుకు గర్వంగా ఉందన్న మంత్రి దుర్గేష్

**విజయవాడ మే 2 మనం బ్యూరో :** భారతదేశం, వియత్నాం దేశాల మధ్య అధ్యాత్మిక సామరస్యాన్ని, బలమైన సాంస్కృతిక సంబంధాన్ని పెంపొందించేలా వియత్నాం బౌద్ధ విశ్వవిద్యాలయంలో ఉత్సవపూర్వకంగా బుద్ధ భగవానుని అవశేషాల ప్రతిష్ట కార్యక్రమం జరిగిందని మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం రాత్రి న్యూఢిల్లీలోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ వద్ద దేశంలోని వివిధ ప్రాంతాల్లో భద్రపరిచిన బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాల పేటికకు నమస్కరించి పటిష్ఠ భద్రత నడుమ భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్(ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఎయిర్ క్రాఫ్ట్) చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్ లో తమ పవిత్ర ప్రయాణం ప్రారంభించామన్నారు. అనంతరం భారతదేశం నుండి తీసుకువచ్చిన పవిత్ర బుద్ధ భగవానుని అవశేషాలను శుక్రవారం ఉదయం వియత్నాం బౌద్ధ విశ్వవిద్యాలయంలోని బుద్ధ హాలులో అంగరంగ వైభవంగా ప్రతిష్టించామన్నారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుతో కలిసి బుద్ధుని పవిత్ర అవశేషాలను వియత్నాం తీసుకువచ్చే పవిత్ర ప్రయాణం అధ్యాత్మిక ఆనందాన్నిచ్చిందని, ఆ గౌరవం పొందినందుకు గర్వంగా ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. మే 1 నుంచి 6వ తేదీ వరకు వియత్నాంలో జరుగుతున్న బుద్ధ భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమం భారతీయ నాగరికత, శాంతియుత, సహన వారసత్వానికి శాశ్వత సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హెూచిమిన్హ్ నగరంలో జరగబోయే బౌద్ధ ధార్మిక కార్యక్రమం లో ప్రదర్శించనున్నామన్నారు.

## మోడీ సభకు


# వరదలా గోదారి ప్రజలు

### భీమవరం లో బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం, మే 2 మనం బ్యూరో :** అమరావతి రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమ సభకు గోదావరి జిల్లాల ప్రజలు పెద్దయెత్తున తరలి వెళ్లారు. శుక్రవారం ఉదయం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పాత బస్టాండ్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అమరావతి రాజధాని పునర్నిర్మాణం కార్యక్రమ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేయుచున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో 150 బస్సులలో 7,500 మంది ప్రజలు పశ్చిమగోదావరి జిల్లా నుండి బయలుదేరి వెళ్లారని తెలిపారు. ఈ సందర్భంగా బస్సులలో ప్రయాణించే వారి అందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా ఆహార పానీయాలు, వైద్య సహాయంతో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బస్సుల్లో ప్రయాణం చేసేవారికి ఎటువంటి అలసట నీరసము రాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అరటి పళ్ళు, జామకాయలు, కేక్స్, వాటర్ బాటిల్స్ ప్రతి బస్సులోను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరు అందరిని సురక్షితంగా తీసుకుని వెళ్లి, తీసుకురావడానికి ప్రతి బస్సుకు ఒక కోఆర్డినేటర్ ను, మహిళా పోలీస్ ను ఏఎన్ఎం ను నియమించడం జరిగిందన్నారు. సాయంత్రం మూడు గంటలకు జరగనున్న ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ సభకు జిల్లా నుండి బయలుదేరి వెళ్లే ప్రజలు అందరూ హాజరై సభను విజయవంత చేసి సురక్షితంగా తిరిగి రావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకాంక్షించారు. అమరావతికి బస్సులు బయలుదేరే ముందు జై అమరావతి, జై జై అమరావతి అంటూ ప్రజలు నినాదాలు చేస్తూ బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, రెవెన్యూ, మెప్మా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు మూలం షణ్ముఖ మద్యం దుకాణం










ఎక్సైజ్ అధికారిణి డ్రైవర్ నవీన్

- రోడ్డు మలుపు వద్ద మద్యం దుకాణం ఏర్పాటు

**వీరులపాడు ,మే 2,మనం న్యూస్ :** మండలం లోని తోటమూల మలుపు వద్ద మద్యం దుకాణం గ్రామాల ప్రజలకు,వాహనదారులకు తలనొప్పిగా మారింది.రోడ్డు మలుపు వద్ద ప్రమాదాలకు నిలయంగా మారింది.అయితే ఇటీవల ఇక్కడ ఏర్పాటు చేసిన మద్యం దుకాణం వల్ల వాహనాల రద్దీ పెరిగి, రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు.దీనిపై గ్రామస్తులు త్వరలో ధర్నాకు సిద్ధమవుతున్నారని తెలుస్తుంది.అంతేకాకుండా బస్సు స్టాండు పక్కనే ఉండటం వలన ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.

ముఖ్యంగా లేడీ ప్రయాణికులు రాత్రి పూట ఇబ్బందులకు గురవుతున్నారు. మద్యం దుకాణం యజమాని ఎక్సైజ్ అధికారిణి దగ్గర ఉండే డ్రైవర్ కుటుంబ వ్యక్తి కావడం గమనార్హం. ఎక్సైజ్ అధికారిణి ప్రజలకు కలిగే ఇబ్బందులు గాలికి వదిలేసి,మామూళ్ల మత్తులో బిజీగా ఉంటున్నారని ప్రలు బహిరంగంగా చెబుతున్నారు.ఇది ఇలా ఉంటే ఎక్సైజ్ అధికారిణి వద్ద డైవర్ గా పనిచేసే కాసాని నవీన్ కార్యాలయానికి సంబంధించిన వ్యవహారాలు, లావా దేవీలు తోపాటు బెల్టు షాపుల యజమానుల వద్ద మాముళ్ల వసూలు చేయటం ఈ ప్రైవేటు వ్యక్తి విధి.అంతే కాకుండా కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటింగ్ చేస్తు ,అదేదో తను ప్రభుత్వ ఉద్యోగిగా ఫీల్ అవుతూ ఎక్సైజ్ శాఖ సమాచారం మొత్తం బహిరంగంగా బయటపెడుతున్నాడు.

దీనిపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూస్తున్న మండల ప్రజలు. ప్రైవేటు వ్యక్తి తన పరిధి దాటి ,తాను తాత్కాలికంగా పని చేస్తున్నా అనే విషయం మరిచి ,ఇష్ట రాజ్యాంగ విచ్చలవిడిగా నేనే రాజు నేనే మంత్రి అని వ్యవహరిస్తున్నాడు.బెల్ట్ షాపుల నుంచి నెల నెల ఈ ప్రైవేటు వ్యక్తి వసూలు చేసి ఇస్తున్నాడనే బహిరంగంగా ప్రజలు చర్చ. ఇటీవలఈ వ్యక్తి కుటుంబ సభ్యుల పేరు పై మద్యం దుకాణం రావడంతో పట్టుకుంటానికి పగ్గాలు లేకుండా పోయి ,భారీ ఆదాయ చవిచూసుకునేపాటికి తాను ఎవరనేస్థాయి మర్చిపోయి ప్రవర్తిస్తున్నాడనే ఆరోపణలు. రెండు ...ండలాలకు బెల్ట్ షాపులపై కేసులు తదితర మద్యం లావాదేవీల కంప్యూటర్ రికార్డ్ వర్క్ మొత్తం ప్రైవేటు ...సన్నల్లోనే జరుగుతున్నాయి .ప్రభుత్వ లావాదేవీలు మొత్తం ఇలా ప్రైవేటు వ్యక్తుల చేతిలో కీలుబొమ్మలా ...ర్గవటం పై ఉన్నతాధికారులకు అతి తొందరలో ప్రజలు ఫిర్యాదులు చేయనున్నారు.

# పాలకొల్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవి

## స్థానిక వైశ్య అభ్యర్థికా? నెల్లూరు నుంచి వచ్చిన వైశ్య అభ్యర్థికా ?

### ఉత్కంఠ భరితం గా మారిన ఎన్నికలు





**పాలకొల్లు, మే 2, మనం ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికలు ఉత్కంఠ భరితంగా మారాయి. ఈనెల 4వ తేదీ ఆదివారం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సారి ఎన్నికలు లో ప్రాంతీయ విభేదాలు తలెత్తడంతో స్థానికంగా పట్టణంలో పుట్టిన ఆర్య వైశ్య సామాజిక వర్గం వారికి , నెల్లూరు నుంచి వచ్చి స్థిరపడిన ఆర్య వైశ్య సామాజిక వర్గం వారి మధ్య హోరాహోరీగా సాగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. గత ఐదు దశాబ్దాలుగా అలాంటి ప్రాంతీయ విభేదాలు లేకుండా ఈ సంఘానికి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యేవారు. అయితే ఈసారి ప్రాంతీయ విభేదాలు తలెత్తడంతో నువ్వా, నేనా అన్న రీతిలో ఎన్నికలకు దారి తీసినట్లు సమాచారం. ఈ సంఘంలో 1500 వరకు ఓటు హక్కు కల్గి ఉన్న సభ్యులు ఉన్నట్లు తెలిసింది. ఈ ఓట్లలో ఇరువర్గాలకు మద్దతుదారులు దాదాపు సమానంగా ఉండడంతో ఈసారి ఎన్నికలు హోరాహోరీగా సాగుతాయని తెలుస్తోంది. ఎన్నికలకు స్థానికంగా పుట్టి పెరిగిన ఆర్య వైశ్య అధ్యక్ష అభ్యర్థి రాపాక ప్రవీణ్ భాను అదేవిధంగా నెల్లూరు నుంచి వచ్చి స్థిరపడి ఉన్న ఆర్య వైశ్య అధ్యక్ష అభ్యర్థి తెలనాకుల కోటేశ్వరరావు ఎన్నికల బరిలో నిలిచారు. వీరు ఇరువురు కూడా ఎన్నికల హామీల కు సంబంధించి మేనిఫెస్టోను కూడా ఇప్పటికే విడుదల చేశారు. తమకు ఎలాంటి ప్రాంతీయ విభేదాలు లేవని కొందరు బాహాబాటంగా చెప్తున్నప్పటికీ ఓటు వేసే సమయానికి ఎవరి స్థానిక అభిమానం వారికి ఉంటుందని మరికొందరు చెప్పడం గమ నార్హం. ఏది ఏమైనప్పటికీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి ప్రాంతీయ విభేదాలు ఈసారి తలెత్తిన నేపథ్యంలో సభ్యులు స్థానిక ఆర్యవైశ్య అభ్యర్థికి పట్టం కడతారా లేక నెల్లూరు నుంచి వచ్చి స్థిరపడిన అభ్యర్థికి పట్టం కడతారా అనేది వేచి చూడాల్సిందే మరి.

# ఉదయ భాస్కర్ కి దాసరి సేవ రత్న అవార్డు అందజేసిన చలనచిత్ర ప్రముఖులు...



**యలమంచిలి, మే 2, మనం న్యూస్ :** సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత గుమ్ములూరు ఉదయ భాస్కర రావు కి దాసరి సేవ రత్న అవార్డు అందుకున్నారు దర్శకరత్న దాసరి నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదు ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన దాసరి ఫిలిం అవార్డు సభలో సినీ నటులు మురళీమోహన్ హీరో సుమన్ సాయి కుమార్ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ అందజేశారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ కార్యక్రమంలో దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ నిర్మాత దిల్ రాజ్ విజయేంద్ర ప్రసాద్ దర్శకులు రేలంగి నరసింహారావు అనిల్ రావిపూడి బి గోపాల్ హీరోయిన్ దివ్యవాణి కోర్టు చలనచిత్ర దర్శకులు నిర్మాతలు నటుడు దర్శకుడు ధనరాజ్ అవార్డు గ్రహీతలు హాజరైనారు ఈ కార్యక్రమానికి జర్నలిస్ట్ ప్రభు స్వాగతం పలికారు.

**ఉదయ్ భాస్కర్ కి అభినందనలు తెలిపిన పాలకొల్లు వాసులు....**

దాసరి అవార్డు గ్రహీత అయిన జర్నలిస్ట్ ఉదయ భాస్కర రావు కి మహారాష్ట్ర బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ ప్రముఖ నటులు కాపినిస్తే కార్టూ నిస్ట్ తాడి బలరాం నటుడు సినీ దర్శకుడు ఆకుమర్తి బాబురావు ఈ సందర్భంగా మహారాష్ట్ర బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ గాలి దేరి సత్యనారాయణ మాట్లాడుతూ రంగస్థలం నటుడు దర్శకుడు సీనియర్ జర్నలిస్ట్ అయిన ఉదయ భాస్కర్ కి దాసరి సేవ రత్న ఫిలిం అవార్డు రావటం పట్ల ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాను అన్నారు.

# పాఠశాల స్లాబ్ నిర్మాణ పనులు పరిశీలించిన

## డీఈఓ సలీం భాష, సర్పంచ్ అరుణ కుమారి





**అమలాపురం, మే 2, మనం ప్రతినిధి :** అమలాపురం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల పితానివారి పాలెం నూతన భవన నిర్మాణపనులలో భాగంగా ఈరోజు స్లాబ్ నిర్మాణం పనులను జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష, కామనగరువు సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ దగ్గర ఉండి నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు. పాఠశాల నూతన భవనం నిధులు లేక నిర్మాణం మధ్యలో ఆగి ఉన్న తరుణంలో సర్పంచ్ నక్కా అరుణకుమారి డీఈఓ దృష్టికి తీసుకువెళ్లగా పాఠశాల వార్షికోత్సవసభకు విచ్చేసి పరిస్థితిని పరిశీలించి తక్షణమే నిధులు మంజూరు చేసిన సంగతి విదితమే. ఆ క్రమంలో ఈరోజు పాఠశాల ఉపాధ్యాయులు సత్యప్రియ రోజా రాణి ఆధ్వర్యంలో స్లాబ్ వేసే పనిని డిఇఓ భాష స్వయంగా విచ్చేసి ఐరన్ సెంట్రింగ్ పరిశీలించి నాణ్యతతో కూడిన విధంగా స్లాబ్ వేయుటకు తగిన సూచనలు చేసారు. సర్పంచ్ అరుణ కుమారి నిర్మాణ పనులు పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా పటిష్టంగా పనులు నిర్వహించాలని సూచించి దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. పాఠశాల పునఃప్రారంభంనాటికి భవనం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చే విధంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలియజేశారు. స్లాబ్ నిర్మాణ కార్యక్రమాల్లో పంచాయితీ కార్యదర్శి సూరపురాజు , గ్రామ పెద్దలు చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ ఎస్ఎంసి చైర్మన్ మరియు సభ్యులు సి ఆర్ పి అనూష గంగాధర్ పాల్గొన్నారు.

# అమరావతి పునర్నిర్మాణ ప్రారంభ సభకు

## జగ్గయ్యపేట నుంచి భారీగా తరలి వెళ్లిన నేతలు కార్య కర్తలు



వాహనాలను జెండా ఊ పి ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట మే 2 మనం న్యూస్ :** అమరావతి పునః ప్రారంభం మహోత్సవానికి జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి 20వేల మందికి పైగా ప్రజలు స్వచ్ఛందంగా తరలి వెళు తున్నట్లుఎమ్మెల్యే శ్రీరాం వచ్చే రాజగోపాల్ తెలిపారు. బిజగ్గయ్యపేట నియోజకవర్గం నుండి బయలుదేరి అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి ప్రజలు వేలాదిగా తరలివెళ్తున్న బస్సులకు జండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం,శ్రీరాం చిన్నబాబు లు వాహనాలను జండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులోకి ఎక్కి మీటింగ్ కి వస్తున్నటువంటి వారితో మాట్లాడి ఎండకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు, అనంతరం ప్రథమ చికిత్స కేంద్రాన్ని సందర్శించారు. దఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ. అమరావతి పునః ప్రారంభం" కార్యక్రమంలో జగయ్యపేట నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో ప్రజల భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో గౌరవప్రదమైన అధ్యాయం ప్రారంభమవుతోంది అనిభారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు కలిసి "అమరావతి పునః ప్రారంభం" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం ద్వారా, ప్రజల రాజధాని అమరావతిని తిరిగి సమర్థంగా ముందుకు తీసుకెళ్లే దిశగా గొప్ప ప్రగతికి నాంది పలికారన్నారు. ఈ మహా కార్యక్రమంలో జగయ్యపేట నియోజకవర్గం నుండి 20,000 మందికిపైగా ప్రజలు స్వచ్ఛందంగా హాజరవుతున్నారు అనిప్రజల నుంచి వచ్చిన ఈ విశేష స్పందన అమరావతిపై వారి విశ్వాసాన్ని, అభిమానం మరియు ప్రజాస్వామ్యంపై నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ప్రతి ఒక్కరి సౌకర్యార్థం రవాణా, ఆహారం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలు వంటి ఏర్పాట్లను సంబంధిత పాలనా శాఖలు సమర్థంగా నిర్వహిస్తున్నాయి అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ప్రత్యేక సమన్వయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలు గాఢమైన నమ్మకంతో ఉన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో అమరావతి నీ దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా రూపుదిద్దుకుంటుంది. ఇది కేవలం నిర్మాణ ప్రణాళిక కాదు, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యంతో సాగే విప్లవాత్మక యాత్ర అని అన్నారు. ఈ పునః ప్రారంభ వేడుక, అభివృద్ధిపై నమ్మకానికి, ప్రజల ఐక్యతకు, మరియు మన ఆత్మగౌరవానికి నిదర్శనంగా నిలుస్తుంది. అమరావతి – ఇది కేవలం భౌగోళిక రాజధాని కాదు, ఇది ప్రతి ఆంధ్రప్రదేశ్ పౌరుడి గుండెల్లో నిలిచిపోయే ప్రజల రాజధాని అని అన్నారు. ఈ పండుగను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి, అధికారులు మరియు వాలంటీర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మరో 500 టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

మంత్రి దుర్గేష్ అధికారులకు ఆదేశాలు

పిట్టల వేమరం, కాపవరం, కానూరు అగ్రహారం తదితర గ్రామాల నుండి ధాన్యం సేకరణ

త్వరలోనే మరిన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకు ఆదేశాలు జారీ

ధాన్యం కొనుగోళ్ల బాధ్యత ప్రభుత్వానిదే..

రైతులు ఆందోళన చెందవద్దని సూచించిన మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు మే 2, మనం న్యూస్ :** వియత్నాం పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ పెరవలిలో రైతులు చేస్తున్న ధర్నా వివరాలు స్థానిక నాయకులను అడిగి తెలుసుకొని వెంటనే వారికి అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో పెరవలి చేరుకున్న జిల్లా, మండల స్థాయి అధికారులు అన్నదాతలకు ధాన్యం కొనుగోళ్లపై హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో నేడు పెరవలి మండలంలోని పిట్టల వేమవరం,కాపవరం, కానూరు అగ్రహారం తదితర గ్రామాల్లో మరో 500 టన్నుల ధాన్యం టార్గెట్ పెంచేందుకు మంత్రి దుర్గేష్ చొరవ చూపారు. త్వరితగతిన రైతుల నుండి ధాన్యం సేకరించాలని అధికారులను ఈమేరకు ఆదేశించారు. త్వరలోనే మిగతా ధాన్యం కొనుగోళ్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో కొనుగోళ్లు మరింత పెరిగే అవకాశం ఉంది. తమది రైతు ప్రభుత్వమని, రైతుల పక్షాన నిలిచేందుకు తాము ఉన్నామని ఈ సందర్భంగా వియత్నాం నుండి మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# కిశోరి వికాసం పై కౌమారదశ బాలికలందరికి అవగాహన అవసరం

సర్పంచ్ కోలాటి రాధ



**పాలకొల్లు, మే 2, మనం ప్రతినిధి:** కిశోరి వికాసం పై కౌమారదశ బాలికలందరికి అవగాహన పెంచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్పంచ్ కోలాటి రాధ అన్నారు. పాలకొల్లు మండలం కాపవరం సచివాలయం పరిధిలో కిశోరి వికాసం కార్యక్రమం ఉద్దేశించి సర్పంచ్ రాధ మాట్లాడారు. సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ యొక్క మొదటి సెషన్ శుక్రవారం నిర్వహించడం జరిగింది. కౌమారదశలో ఉన్న బాలికలందరికి శుక్రవారం ఉదయం పరిచయ ఉపన్యాసం లో భాగంగా గ్రామ/వార్డు స్థాయి లో కిషోర బాలికలందరికీ వ్యక్తుల మధ్య సత్సంబంధాలు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో , పంచాయతీ సెక్రటరీ డి శ్రీనివాస్, ఏ ఎన్ ఎం మణి, జి ఎం ఎస్ కే శశిరేఖ, అంగన్వాడీ టీచర్లు పద్మ, మాసేనమ్మ,లలిత, భవాని, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ ఆధ్వర్యంలో మెగా చిల్డ్రన్ బైబిల్ శిక్షణ తరగతులు



**జీలుగుమిల్లి, మే 2, మనం న్యూస్ :**మండల కేంద్రంలోని గ్రేస్ మందిర్ ప్రాంగణంలో ఐదురోజుల పాటు చిన్న పిల్లలకు బైబిల్ శిక్షణ తరగతులు మరియు మానసిక ఉల్లసాన్ని కలిగించే క్రీడలు నిర్వహించారు నిర్వాహకులు. ఈ సందర్భంగా గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు పాస్టర్ బి. ఎజ్రాశాస్త్రి మరియు నిర్మల శాస్త్రి మాట్లాడుతూ పిల్లలకు మంచి మార్గాన్ని వారికి బాల్యం లోనే బోధిస్తే వాళ్ళు పెద్దవాళ్ళు అయినా తర్వాత కూడా అదేమార్గాన్ని అనుసరిస్తారని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా దాదాపుగా 250 పిల్లలకు తల్లిదండ్రులను,పెద్దలను గౌరవించడం,పరిశుభ్రంగా ఉండటం,నాయకత్వపు లక్షణాలను నేర్పించడం ముఖ్యంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బైబిల్ లోని ప్రసిద్ధమైన వాక్యములను బోధించడంతోపాటుగా పిల్లలు అభ్యసించిన బైబిల్ పాఠ్యాంశాలన్నిటిమీద పరీక్షలు నిర్వహించామని, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశామని తెలిపారు. ఈ ఐదు రోజులు పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించి వీటిలో గెలుపొందిన వారికి బహుమతులను అందించడంతో పాటు చిల్డ్రన్ బైబిల్ తరగతులకు హాజరైన ప్రతీ విద్యార్థికి బహుమతి మరియు సర్టిఫికెట్ అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి టోనీ,ఎం. తిరుపతిరావు,కె. గంగాధర్, కృపజ్యోతి, వి.స్పందన, నళిని,స్వరూప,మనీషా,భవాని మరియు సంఘస్తులు పాల్గొన్నారు.

# వడాలి గ్రామ సచివాలయానికి వాటర్ కూలర్ బహుకరణ



**ముదినేపల్లి మే 2, మనం న్యూస్ :** ముదినేపల్లి మండలం వడాలి గ్రామ సచివాలయానికి గ్రామానికి చెందిన ఏఎంసీ మాజీ డైరెక్టర్ గురువు సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం కుమారులు అప్పాజీ , రాంబాబు , నాగమల్లేశ్వరరావు లు వాటర్ కూలర్ ను వితరణ చేశారు. ఈ వాటర్ కూలర్ ను కైకలూరు నియోజకవర్గం టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహరావు చేతుల మీదగా అందజేయగా గ్రామ సచివాలయ కార్యదర్శి యార్లగడ్డ శ్యాంసుందర్ , నక్కా అప్పారావు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమరావతికి రాజధాని పునర్నిర్మాణ సభకు బస్సుల్లో భారీగా తరలిన ఎన్డిఏ శ్రేణులు



**ముదినేపల్లి , మే 2, మనం న్యూస్ :** అమరావతి రాజధాని పునఃనిర్మాణ సభకు ముదినేపల్లి మండలం నుండి ఎన్డీఏ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఎంపీడీవో కార్యాలయ సమీపంలో నుండి వెళ్లిన వాహనాలను టిడిపి కైకలూరు ఇన్చార్జ్ వీరమల్లు నరసింహారావు , పొసిన పాండురంగారావు , కొడాలి వినొద్ , చలసాని జగన్మోహన్ రావులు ప్రారంభించారు. మండలంలో పలు గ్రామాల నుండి టీడీపీ , జనసేన , బిజెపి నాయకులు , కార్యకర్తలు ప్రధాని మోడీ సభకు తరలివెళ్లారు.

# గిరిజన సంఘాల ఏజెన్సీ బంద్ విజయవంతం



–ప్రత్యేక డి.ఎస్.సి ప్రకటించాలని ఏజెన్సీ బంద్ కు పిలుపునిచ్చిన గిరిజన సంఘాలు

**జీలుగుమిల్లి, మే 2, మనం న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయ ఉద్యోగాలను ప్రత్యేక డి.ఎస్.సి ద్వారా గిరిజనులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘాలు పిలుపుమేరకు శుక్రవారం నిర్వహించిన ఏజెన్సీ బంద్ విజయవంతం అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన డి.ఎస్.సి నోటిఫికేషన్ లో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయుల పోస్టుల నియామకం కొరకు స్థానిక గిరిజనులకు ప్రత్యేక డి.ఎస్.సి నిర్వహించి ఈ ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు స్థానిక గిరిజనులకే చెందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఏజెన్సీ బంద్ నిర్వహించారు. గిరిజన సంఘాల ఆధ్వర్యంలో వారి విజ్ఞప్తిమేరకు ఉదయం నుండే ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపారసముదాయాలు మూసివేశారు. గిరిజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక గిరిజనులందరూ ఈ బంద్ లో పాల్గొని ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డి.ఎస్.సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బంద్ కి సహకరించిన ప్రతీ ఒక్కరికీ గిరిజన సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# బాల్య వివాహాలు శారీరక మానసిక సమస్యలు సృష్టిస్తాయి

–ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి సుందరమ్మ



**ముదినేపల్లి , మే 2, మనం న్యూస్ :** బాల్య వివాహాలు బాలికలకు శారీరక , మానసిక పరిస్థితులు సృష్టిస్తాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ భూపతి సుందరమ్మ అన్నారు. మండలంలోని సింగరాయపాలెంలో కిశోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు ఎదిగే సమయంలో ఎలా ఎదగాలి , మెలగాలి , చెడు అనార్థాలు , సెల్ఫోన్ వాడకం తదితర బాల్య వివాహల అనర్థాలు , డ్రాప్ అవుట్ అవ్వకుండా బాగా చదువుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా కార్యదర్శి రోహిణి , వెల్ఫేర్ అసిస్టెంట్ తేజ , ఆశ వర్కర్ లిల్లీ పుష్పం , అంగనవాడి కార్యకర్తలు రత్నతులసి , సముద్రవేణి , రిబ్కా , కిషోర బాలికలు పాల్గొన్నారు.

# మర్రెడ్డికి డిసిసి బ్యాంక్ చైర్మన్ బాధ్యతలు



**గొల్లప్రోలు మే 2, మనం న్యూస్ :** ఎక్కడి వాడైనా చక్కని వాడు పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి ఆయన సేవలను జనసేన పార్టీ గుర్తించి ఆయనకు జనసేన పార్టీ తరపునుండి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్గా మరిరెడ్డి శ్రీనివాసరావు నియమితులైనట్లు పిఠాపురం గొల్లప్రోలు యు కొత్తపల్లి జనసేన పార్టీ వర్గాల నుండి ప్రాథమిక సమాచారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్గా అవకాశం అరుదుగా కొంతమందికే లభిస్తుంది ఆ నేతల కోవకు చెందిన మర్రెడ్డి శ్రీనివాస్ కు ఎన్డీఏ ప్రభుత్వం అవకాశం కల్పించడంపై స్థానిక జనసేన పార్టీ నాయకులు పిల్లా శివశంకర్ జనసేన పార్టీ నాయకుడు పిఠాపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మొగలి బాబ్జి కురుమళ్ళ రాంబాబుబసాచిట్టిబాబు మాధురి విద్యాలయాల అధినేత కడారి తమ్మయ్య నాయుడు మామిడాల సూరిబాబు పర్ల రాజా బలిరెడ్డి గంగ బాబు పలువురు జనసైనికులు వీర మహిళలు ఆ పార్టీ అభిమానులు పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ కు పిఠాపురం శాసనసభ్యుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పిఠాపురం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యుడు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కి పిఠాపురం జనసేన పార్టీ నేతలు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ గొల్లప్రోలు పిఠాపురం కొత్తపల్లి మండలాలలో అంబరాన్ అంటే విధంగా సంబరాలు జరుపుకుంటున్నారు..

# కిశోర బాలికలలో అవగాహన కల్పించిన సర్పంచ్ అరుణ కుమారి



**అమలాపురం, మే 2, మనం ప్రతినిధి :** కామనగరువు పంచాయితీ కార్యాలయంలో జరిగిన కిశోరి వికాసం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాలికలలో శారీరక మానసిక వికాసం ఏర్పడిన తరువాతనే ప్రభుత్వం నిర్ణయించిన వయసు తరువాతే బాలికలకు వివాహాలు జరిపించాలని వారిలో చైతన్యం రగిలించి అవగాహన కల్పించారు. పేరూరు సెక్టార్ సూపర్ వైజర్ కె.అన్నపూర్ణ ఈశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలికలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు .పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను సర్పంచ్ పలు ప్రశ్నలు అడిగారు. బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలు ఏమిటి అని ప్రశ్నించగా విద్యార్థులు చక్కని సమాధానం తెలియజేశారు. కిశోర దశలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలికలలో శారీరక మార్పులు సహజమేనని వాటిని ధైర్యంగా ఎదుర్కొని ఒత్తిడిని అధిగమించాలని వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు .బాలికలు స్వశక్తితో నిలబడడానికి చదువు ఎంతో అవసరమని ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువు కొనసాగించాలని అరుణ కుమారి హితవు పలికారు. బాలల హక్కులచట్టం గురించి కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆడపిల్లల పట్ల వివక్ష, అసమానతలు ఉన్నత విద్యా నైపుణ్యాలు ఆర్థిక అంశాల నిర్వహణ పొదుపు వంటి అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీస్, ఎఎన్ఎం, ఆశా, డ్వాక్రా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రంశెట్టి కి దాసరి సేవా రత్న అవార్డు



**పాలకొల్లు, మే 2, మనం ప్రతినిధి::** ప్రముఖ సాహితీ, సాంస్కృతిక, నాటక రంగ ప్రోత్సాహకులు, సామాజిక కార్యకర్త అయిన పట్టణానికి చెందిన ఎర్రంశెట్టి వెంకటరత్నం కు ప్రతిష్టాత్మకమైన దాసరి సేవారత్న అవార్డు లభించింది. అవార్డును హైదరాబాద్ దాసరి సిని అవార్డు బహుకరణ సభలో వెంకటరత్నం అందుకున్నారు. ఈ మేరకు ఆయన తెలిపారు. ప్రముఖ సినీ ప్రముఖులు మురళీమోహన్, హీరో సుమన్, సాయికుమార్ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ, రేలంగి నరసింహారావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు తెలిపారు. అవార్డు అందుకున్న వెంకటరత్నంను పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# ప్రధాని మోడీ సభకు తరలి వెళ్ళిన కూటమి శ్రేణులు




**కైకలూరు, మే 2, మనం ప్రతినిధి:** స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సారధ్యంలో అమరావతి రాజధాని పునః ప్రారంభ పనులు ప్రారంభించనున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు కైకలూరు నియోజకవర్గం నుండి వేలాదిమంది కూటమి శ్రేణులు పాల్గొనున్నారు. జెండా ఊపి బస్సులను ప్రారంభించిన కూటమి నాయకులు ఈ సందర్భంగా ఇంత గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం రావడం సంతోషకరమని ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బస్సులలో ప్రయాణించే వారి అందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆహారపానియాలు వైద్య సహాయంతో అన్ని ఏర్పాట్లు చేసినారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బస్సులలో ప్రయాణం చేసే వారికి ఎటువంటి అలసట నీరసం రాకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సభకు వెళ్లే ప్రజలందరూ సభను విజయవంతం చేసి సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు,మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అడవి కృష్ణ,రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,బూరుబోయిన శ్రీనివాసరావు,జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) బిజెపి నాయకులు పెరిచర్ల ప్రసాద్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్నకు అమలాపురం వాస్తవ్యులు ఇత్తడి కుందె లు విరాళం



**ఆత్రేయపురం మే 2, మనం న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శుక్రవారం అమలాపురం వాస్తవ్యులు కరాటం సూరిబాబు, భామమణి వారి కుటుంబ సభ్యులు 14.5 కేజీల ఇత్తడి దీపం కుందెలను సమర్పించారు. దాతలకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రదరరావు ఆధ్వర్యం లో వారికి దేవస్థానం అర్చకులు స్వామివారి దర్శనం అనంతరం వేదాశీర్వచనం చేసి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

# యవ్వనంగా, మెరిసే చర్మం కోసం ఐదు సూపర్ ఫుడ్స్



**గాంధీనగర్ మే 2 మనం న్యూస్:** చర్మ నిపుణురాలు మరియు కాస్మోటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్, ఆహారం మన బాహ్య రూపంలో కీలక పాత్ర పోషిస్తుందని నమ్ముతారు, చర్మ సమస్యలకు, ముఖ్యంగా ముడతలు, సన్నని గీతలకు చికిత్స చేయడానికి, రోజువారీ భోజనంలో బాదం, పెరుగు వంటి పోషకమైన ఆహారాలు, ఇతర ఆరోగ్యకరమైన ఎంపికలను చేర్చుకోవాలని ఆమె సిఫార్సు చేస్తున్నారు. యవ్వనంగా మెరిసే చర్మం కోసం బాదం, సాల్మన్, చిలగడదుంప, సిట్రస్ పండ్లు, పెరుగును ఆహారంలో చేర్చుకోవాలి. ఈ ఐదు యాంటీ-ఏజింగ్ సూపర్‌ఫుడ్‌లను తీసుకోవడం ద్వారా యవ్వనంతో మెరిసే చర్మాన్ని పొందవచ్చు.


# హార్పిక్ బ్రాండ్ అంబాసిడర్ గా షారూఖ్ ఖాన్




**గాంధీనగర్ మే 2 మనం న్యూస్:** వంద మిలియన్లకు పైగా కుటుంబాలు విశ్వసిస్తున్న ఇంటి పారిశుధ్యపు సొల్యూషన్లలో అగ్రగామి అయిన భారతదేశపు నెం.1 టాయిలెట్, బాత్రూమ్ క్లీనర్ హార్పిక్, కింగ్ ఆఫ్ బాలీవుడ్ షారూఖ్ ఖాన్ కు తన బ్రాండ్ అంబాసిడర్ గా స్వాగతం పలకటం ద్వారా తన చరిత్రలో ఒక మైలురాయిని సగర్వంగా ప్రకటిస్తోంది. అత్యుత్తమ పరిశుభ్రతను అందించే హార్పిక్ యొక్క విశ్వసనీయమైన చరితను షారూఖ్ ఖాన్ కు ఉన్న అపారమైన ఆకర్షణ, ఒకే విధమైన విలువలు, భారతీయ కుటుంబాల్లో అపారమైన ప్రభావాన్ని ఈ శక్తివంతమైన భాగస్వామ్యం ఏకం చేస్తుంది. ఈ చారిత్రాత్మక భాగస్వామ్యం ఆరంభానికి గుర్తుగా హార్పిక్, షారూఖ్ ఖాన్ తో “హార్పిక్ హై నా” అనే ఒక కొత్త టీవీసీని విడుదల చేయబోతోంది. కేవలం డిటర్జెంట్లకు మెరుగైన ప్రత్యామ్నాయంగా కాక, సంపూర్ణమైన టాయిలెట్ పరిశుభ్రతకు ఒక పరిపూర్ణమైన పరిష్కారంగా హార్పిక్ స్థానాన్ని ఈ క్యాంపెయిన్ బలంగా చాటుతుంది.

# కొత్తపేట నియోజకవర్గం నుండి అమరావతి భారీగా వెళ్లిన కూటమి నాయకులు

**రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి కొత్తపేట నియోజకవర్గం నుండి బయలుదేరిన జన సందోహం**





**కొత్తపేట మే 2, మనం న్యూస్.** రాజధాని అమరావతి అభివృద్ధి పనుల పునఃప్రారంభం, ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు నియోజకవర్గం నుండి భారీ జన సందోహం రావులపాలెం పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద నుండి బయలుదేరి వెళ్లారు. కొత్తపేట, ఆలమూరు, ఆత్రేయపురం, రావులపాలెం మండలాల నుండి 10 బస్సులు, 40 కారులతో భారీగా తరలివెళ్లడం జరిగింది. బస్సుల్లో వెళ్ళేవారి సౌకర్యార్థం మంచి నీళ్ల బాటిల్స్, భోజనం ప్యాకెట్స్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచారు.

# జగ్గయ్యపేటలో ఈదురు గాలుల బీభత్సం

- పడిపోయిన విద్యుత్ స్తంభాలు ం కొట్టుకుపోయిన ఇంటి రేకులు
- చెట్ల నుంచి రాలి పోయిన మామిడికాయలు
- దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్







**జగ్గయ్యపేట మే 2 మనం న్యూస్ :** గురువారం అర్ధరాత్రి జగ్గయ్యపేటలో వీచిన భీకర గాలులకు అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ట్రాన్స్ఫారంలో మంటలు చెలరేగాయి. ఇంటి పై కప్పు రేకులు కొట్టుకుపోయాయి. మామిడి తోటలో కాయలు దాదాపుగా రాలి కింద పడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో జగ్గయ్యపేట పరిసర ప్రాంత వాసులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. గురువారం రాత్రి సుమారు ఒంటిగంట రెండు గంటల ప్రాంతంలో తీవ్రమైన ఈదురు గాలులతో జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొంది. తీవ్రమైన ఈదురు గాలులతో ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోవటంతో ఇళ్లలో ఉన్నవారు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. షేర్ మహమ్మద్ పేట రామచంద్రుని పేట గ్రామాల మధ్య విద్యుస్తంబాలు నెలకొరిగాయి. పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి గుడి ఆలయం సమీపంలో ట్రాన్స్ఫారం పేలిపోయి మంటలు చే లరేగాయి. మామిడి తోటల్లో గాలికి మామిడి పండ్లు నెలరాయి. ఎండపోసిన ధాన్యం తడిసిపోయింది .మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లినట్టు రైతులు తెలిపారు. అర్ధరాత్రి వేళ తీవ్ర గాలులతో ఇంటి పైకప్పులు లేచిపోవటంతో ఇండ్లలోని వారు బయటకు పరుగులు తీశారు. చాలా ప్రాంతాల్లో విద్యుస్ స్తంభాలు నెలకు ఓరిగాయి. మామిడి పంటలకు ఈ గాలుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది చెట్లకు ఉన్న కాయలు 70% పైగా రాలిపోయాయని మామిడి రైతులు వాపోతున్నారు. పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి గుడి వద్ద ట్రాన్స్ఫారం లొ మంటలు చెలరేగాయి. పట్టణంలోని ధనంబోడు రైల్వే కట్ట విద్యానగర్ టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకో రిగాయి. పట్టణంలోని తొర్రగుంటపాలెంలో గురువారం రాత్రి వేసిన ఈదురు గాలులకు విజయ పాల బూతు దెబ్బతిని సుమారు 30 వేల రూపాయల నష్టం వాటిలినట్లు యజమాని తెలిపారు. జగ్గయ్యపేటసమీపంలోని స్టీల్ ప్లాంట్ నాగసత్యమ్మ అమ్మవారి గుడి వద్ద గుడి ముందు ఉన్న రేకులు షెడ్డు గాలికి ఎగిరి రోడ్డుకు అవతలగా పడింది. అర్ధరాత్రి గాలి బీభత్సానికి నిలిచిపోయిన విద్యుత్ సరఫరా జగ్గయ్యపేట పట్టణంలో మధ్యాహ్నం రెండు గంటలకు పునరుద్ధరించారు.

**గాలి బీభత్సానికి దెబ్బతిన్న ప్రాంతాల్లో ఎమ్మెల్యే రాజగోపాల్ పర్యటన ....**

గురువారం రాత్రి తీవ్ర గాలికి విద్యుత్ స్తంభాల విరిగిపడి, ఇంటి పైకప్పు రేకులు కొట్టుకుపోయిన పలు ప్రాంతాలను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను ట్రాన్స్ఫారములను వెంటనే మార్చాలని సాధ్యమైనంత త్వరగా కరెంటు సరఫరాను పునరుద్ధరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రం గాపురం రాఘవేంద్ర తెలుగుదేశం నేత ధూళిపాళ్ల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# యుక్త వయస్సు బాలికల కొరకు వేసవి శిక్షణా కార్యక్రమం..

**కిశోరి వికాసంపై పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి..**



**ఏలూరు, మే 2, ఏలూరు బ్యూరో :** యుక్తవయస్సులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్ కు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. కౌమార బాలికల సాధికారిత లక్ష్యంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కిశోరీ వికాశంపై గోడపత్రికను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈనెల 2వ తేదీ నుంచి జూన్ 10 వరకు వివిధ శిక్షణా కార్యక్రమాలను యుక్తవయస్సు బాలికలకు అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు స్థాయిలో కిశోరీ బాలికల సాధికారత కొరకు ఆరు అంశాలను చర్చిస్తూ ముందుకు సాగే విధంగా పుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా యుక్తవయస్సు బాలికలకు విద్య ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతుపరిశుభ్రత, వ్యక్తిగత పరిశు భ్రత, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శనం, రక్షణ అంశాలు, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ భద్రత, పోక్సో చట్టం వంటి అంశాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలల సంరక్షణ కు అవసరం అయిన టోల్ ఫ్రీ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం, నిర్ణయాధికారం, లింగ వివక్ష, పునరుత్పత్తి ఆరోగ్యం, శారీరక వ్యాయామం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడీ,సచివాలయ కేంద్ర పరిధిలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

గ్రామ/వార్డు స్థాయి వనరుల బృందం, అంటే మహిళా పోలీసు, అంగన్వాడీ కార్యకర్త, ఏ.ఎన్.ఎం, వి.ఓ నాయకురాలు/సభ్యురాలు, సి.ఆర్పి లేదా విద్యా కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం నిర్దేశిత బోధన ఆయా అంశాల మీద సంబంధిత రిసోర్స్ పర్సన్ ద్వారా అవగాహనా తరగతులు (గ్రూపు చర్చలు) నిర్వహిస్తారన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ నియంత్రణలో పని చేసే ఫీల్డ్ స్థాయి సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేయాలన్నారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ, వార్డు స్థాయి బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావేశాలు శుక్రవారం అన్ని సచివాలయాల్లో తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి మహిళా పోలీసులు సదరు కమిటి కి మెంబర్ కన్వీనర్ గా ప్రధాన భూమిక పోషిస్తారని తెలిపారు. ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమాలను ఈసాధన పోర్టల్ లో అప్లోడ్ చేయాలి, ఈ వేసవి కార్యక్రమం మొత్తం విజ్ఞానవంతం గా,ఆనందోత్సాహంగా ఉండాలని దీనిలో ప్రతీ కిశోర బాలిక పాల్గొనేలా చూడాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి పి. శారద,జిల్లా బాలల సంరక్షణా అధికారి డాక్టర్ సి హెచ్. సూర్య చక్రవేణి, డిపిహెచ్ఎన్ఓ జ్యోతి, పిడి ఆఫిస్ ఈవో వి. మల్లిక, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ రాజు, డి సి పి యు సిబ్బంది జాహ్నవి, సునీత, మాధవి, రాజ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణ పను లకు శ్రీకారం



**భూమి పూజ చేసిన బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి**

జగ్గయ్యపేట మే 2 మనం న్యూస్ : జగ్గయ్యపేట పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణ పనులకు విగ్రహ కోర్ కమిటీ సభ్యులతో కలిసి గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం విజయవాడ రోడ్ లోని దుర్గాపురం , తొర్రకుంట పాలెం జంక్షన్ వద్ద ఛత్రపతి శివాజీ చౌక్ లో విగ్రహ నిర్మాణ పనులు కు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిన అనంతరం లక్ష్మీ నరసింహ శాస్త్రి మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలోకి విచ్చేసేవారికి మొట్టమొదటిగా హిందూ ధర్మ రక్షకుడు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఉండేలా ఏర్పాటు చేస్తున్న కోర్ కమిటీ విగ్రహం కమిటీ ప్రతినిధులను అభినందిస్తున్నట్లు తెలిపారు. అత్యంత అద్భుతంగా కోటపై గుర్రంపై విజయకేతనం తో ఉన్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం సంతోష దాయకమన్నారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర విగ్రహ నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళరావు, విగ్రహ కోర్ కమిటీ ప్రతినిధులు పబ్బతి నరేంద్ర, సంక భాస్కర్, నోముల రఘు, అల్లి రవిచంద్, ఉత్సవ కమిటీ సభ్యులు పబ్బతి సత్యనారాయణ, రామ్మోహన్ రావు, సురేష్ చంద్రశేఖర్, గోపి, గణేష్, మోహన్ రావు, కాట గాని నరసింహారావు, సైదా ,కార్తీక్ మున్సిపల్ కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, శివాజీ యువసేన, అభిమానులు పాల్గొన్నారు.

# అమరావతి పున ప్రారంభ సభకు 5 వేల మంది



**పాలకొల్లు, మే 2,మనం ప్రతినిధి :** మంత్రి రామానాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ. అమరావతి రాజధాని పున ప్రారంభ సభకు పాలకొల్లు నియోజకవర్గం నుంచి ఐదువేల మంది తరలి వెళ్లారు. మంత్రి రామానాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయన ఆదేశాలతో ఉత్సాహంగా మహిళలతో సహా పెద్ద సంఖ్యలో వెళ్లడం విశేషం. అమరావతి రాజధాని ప్రారంభోత్సవ కార్యక్రమానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో జరిగిన సభకు ప్రధాన మోడీ రావడంతో కూటమి శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా వెళ్లారు. మంత్రి రామానాయుడు ప్రజలు వెళ్లేందుకు ప్రత్యేక బస్సులు, కార్లను ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా మధ్యాహ్నం, రాత్రికి బిర్యానీ పొట్లాలు, సాంబార్ అన్నం, పెరుగన్నం, అరటిపళ్ళు, మజ్జిగ, స్వీట్లు, ఫ్రూట్స్, మంచినీళ్ల బాటిల్స్ ఇలా అన్ని రకాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. నాయకులకు బాధ్యతలు అప్పగించారు. పాలకొల్లు పట్టణంతోపాటు అన్ని గ్రామాల నుంచి తరలి వెళ్లిన ప్రజలతో సందడి వాతావరణం చోటుచేసుకుంది. పార్టీ జెండాలు రెపరెపలాడాయి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల నాయకత్వం వర్ధిల్లాలి... మంత్రి రామానాయుడు జిందాబాద్ అంటూ కూటమి శ్రేణులు నినాదాలు చేశారు. పాలకొల్లు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జరుగుతున్న అభివృద్ధి పనులతో ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారు. కూటమి నాయకుల నేతృత్వంలో బస్సులు,కార్లు ర్యాలీగా వెళ్లాయి.

# కిడ్నీ బాధితునికి వాకర్స్ క్లబ్ పాలకొల్లు మందుల సాయం



**పాలకొల్లు, మే 2,మనం ప్రతినిధి :** కోనసీమ జిల్లా మలికిపురం మండలం అడవిపాలెం గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికుడు బోసుకొండ పాండురంగారావు తన రెండు కిడ్నీలు చెడి పోవడంతో డయాలిసిస్ చేయించుకుంటూ వైద్య సహాయం పొందుతున్నాడు. మందులు కొనుగోలు చేయలేని అతని పరిస్థితిని వాకర్స్ క్లబ్ పాలకొల్లు దృష్టికి తెలిసిన వారు తీసుకురావడంతో స్పందించిన క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ తరపున అతని భార్య చేతికి పాలకొల్లు లో శుక్రవారం సాయంత్రం 10 వేల రూపాయల విలువైన మందులను అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, సభ్యుడు టంగుటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నార్కెడుమిల్లి లో పేకాట శిభిరం పై దాడి

**పేకాట ఆడుతున్న 5 గురు వ్యక్తులు అరెస్ట్.**



**ఆత్రేయపురం మే 2, మనం న్యూస్.** నార్కెడు మిల్లి పాలెం గ్రామ శివారున పేకాట ఆడుతున్నారు అని సమాచారం రావడంతో ఎస్సై దాడి చేసి అయిదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 22,500/- రూపాయల నగదును స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము తెలిపినారు.

# శభాష్ టీమ్ ఎన్టీఆర్...


- సమష్టి కృషితో అమరావతి పునఃప్రారంభం కార్యక్రమం విజయవంతం
- మంచి ఫలితాలిచ్చిన మైక్రో లెవెల్ ప్లానింగ్
- ప్రతి చిన్న అంశంపైనా ప్రత్యేక దృష్టిపెట్టడంతో మంచి ఫలితాలు
- వేసవి నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లపై ప్రజల నుంచి ప్రశంస
- మండల, జిల్లాస్థాయి నోడల్ అధికారులకు అభినందనలు
- కీలక సేవలందించిన కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ)
- సీసీ టీవీ దృశ్యాల ద్వారా నిరంతర పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**విజయవాడ మే 2 మనం బ్యూరో :** రాష్ట్ర చరిత్రలో కీలక ఘట్టమైన నవ్య రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో టీమ్ ఎన్టీఆర్ చేసిన కృషి ప్రశంసనీయమని, కార్యక్రమం లో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సుల్లో వచ్చిన వారు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది పడకుండా విజయవాడలో ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసిన ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, తాగునీరు వంటి వాటిని ఏర్పాటు చేశారు. అదేవిధంగా వేసవి నేపథ్యంలో ప్రత్యేకంగా తాగునీటి పాయింట్లు, మజ్జిగ పాయింట్లు ఏర్పాటుచేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయ సాధనకు, ఎక్కడైనా ఏ విషయంలోనైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే సరిదిద్దేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని (సీసీసీ) ఏర్పాటు చేశారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, ట్రాఫిక్, పురపాలక తదితర శాఖల అధికారులు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఉండి నిత్యం క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని సమన్వయం చేశారు. కలెక్టర్ లక్ష్మీశ సైతం కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి నిరంతరం పరిస్థితిని సమీక్షించడంతో పాటు క్షేత్రస్థాయిలో సుడిగాలి పర్యటనలు చేశారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద మాట్లాడుతూఎంఐపీ, వీవీఐపీ, వీఐపీ తదితరులకు విజయవాడలో వసతి కల్పించడం, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం, విజయవాడకు వచ్చిన బస్సులు ఏయే మార్గాల్లో వెళ్లాల్లో సరైన విధంగా దిశానిర్దేశం చేయడం, విశాఖపట్నం, మన్యం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి భోజనం, తాగునీరు అందించడం వంటివి చేశామన్నారు. ప్రతి బస్సు పార్కింగ్ ఎక్కడ చేయాలనేది కూడా స్పష్టంగా సూచనలు జారీచేశామన్నారు. వెస్టర్న్ బైపాస్, సర్వీసు రోడ్లను కూడా ఉపయోగించుకున్నట్లు తెలిపారు. ఎక్కడా భోజనం, తాగునీటికి కొరత అనే మాట లేకుండా చూశామన్నారు. కార్యక్రమం అనంతరం దూరప్రాంతాలకు తిరిగివెళ్తున్న వారికి రాత్రి భోజనం కూడా అందించినట్లు తెలిపారు. మండల, జిల్లాస్థాయి నోడల్ అధికారులు, ఆర్‌డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు కార్యక్రమంలో కీలక భాగస్వాములై సేవలందించారని.. వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి అధికారులు, మంత్రివర్యుల బృందం సహకారంతో పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రణాళిక ప్రకారం పనిచేసి విజయవంతం చేసినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

# ర్యాలి గ్రామ వాసుల చిరకాల వాంఛ ఎప్పుడు నెరవేరేనో?







- ఇరుకుగా ఉన్న ప్రధాన రహదారి విస్తరణ నిర్మాణం.
- నాలుగు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే వంతెన శిథిలావస్థకి చేరువలో ఉంది క్రొత్త వంతెన నిర్మాణం.

**ఆత్రేయపురం మే 2, మనం న్యూస్.** కూటమి ప్రభుత్వం ఏర్పాటైనా తరువాత కొత్తపేట నియోజకవర్గంలో వేగంగా అభివృద్ధి పనులు చేపట్టినా ఇప్పటి వరకు మేజర్ పంచాయతీల్లో ఒకటైన ర్యాలి గ్రామం పంచాయతీ. ఈ గ్రామ ప్రజలు ఏ పార్టీకి మెజారిటీ ఇస్తే వాళ్లే రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తారు అనేది నానుడి. దేశంలోనే ప్రధాన ఆలయాల్లో ఒకటిగా ప్రఖ్యాత చెందిన శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఈ గ్రామ సొంతం. ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్టాలనుండి భక్తులు పెద్ద పెద్ద టూరిస్ట్ బస్సుల్లో వస్తూ ఉంటారు. రావులపాలెం వైపు నుండి ర్యాలి వైపు ఒక పెద్ద వెహికల్ వస్తే దారిలో రెండో వైపు ఒక ఆటో వచ్చినా తప్పుకోవడానికి చాలా ఇబ్బందిగా ఇరుకుగా ఉండి స్కూల్ పిల్లల బస్సులు, ప్రయాణికులు, ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో గుడి సెంటర్ నుండి ఊరి చివారు వరకు రోడ్డు వెయ్యడానికి అనుమతులు వచ్చినప్పటికి, రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు తొలగించాల్సి ఉండగా, అప్పటి నాయకుల స్వార్ధ రాజకీయలకు రోడ్డు పనులను నిలిపి వేసి ఇక్కడ నిధులను ఊబలంక గ్రామానికి తరలించేశారనే విమర్శలు ఉన్నాయి. ఈ రహదారి నాలుగు గ్రామాల ప్రజలకు ఉపయోగ పడుతుంది. ఇప్పటికైనా కూటమి నాయకులు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రధాన రహదారి నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తో మాట్లాడి యూనియన్ బ్యాంకు ముందు నుండి ఉన్న అక్రమణలను తొలగించి విశాలామైన రోడ్డు నిర్మించడానికి సహకరించాలని ప్రజలు కోరుచున్నారు. అదే విధంగా ర్యాలి గ్రామం నుండి ఊబలంక, రావులపాలెం గ్రామాలకు వెళ్లాలంటే ప్రధాన పంటకాలువ పై ఉన్న వంతెన ప్రధానం. అలాంటి ఆ వంతెన కొన్ని సంవత్సరాల నుండి శిథిలావస్థలో ఉందని, హెవీ వెహికల్స్ ఇసుక లోడు, మట్టి ట్రాక్టర్ లు లాంటివి వెళ్లే సమయంలో జరగరానిది జరుగుతుందేమోననే భయంతో, నూతన వంతెన నిర్మాణం కొరకు గ్రామ ప్రజలు రాజకీయ నాయకులకు మోర పెట్టుకొంటున్నా ఇప్పటి వరకు మోక్షం రాలేదు. ర్యాలి గ్రామ ప్రజల చిరకాల కోరికలు ప్రధాన రహదారి విస్తరించి విశాలామైన రోడ్డు నిర్మించాలని, శిథిలావస్థకి చేరిన వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మించాలని కోరుచున్నారు. ఎమ్మెల్యే, కూటమి నాయకులు, ప్రభుత్వ పెద్దలు, అందరూ ఈ ప్రధాన సమస్యలపై ధ్రుష్టి సారించి పరిష్కరించవలసిందిగా కోరుచున్నారు.

# ప్రధాని మోది సభకు బయలుదేరిన బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్




**జగ్గంపేట, మే 2, మనం న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా దూరదృష్టి ఉన్న గొప్ప నాయకుడని, ఒక ప్రత్యేకమైన ప్రణాళికలో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి భావితరాలకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలు, ప్రపంచ స్థాయి వసతులతో నిర్మాణం చేస్తున్నారని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అమరావతిలో జరిగే అమరావతి పునర్నిర్మాణ ప్రారంభ సభకు జగ్గంపేట నియోజకవర్గం నుండి 12 బస్సులలో కార్లలోను 800 మంది బయలుదేరి వెళ్లారు. ఈ బస్సులకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ చంద్రబాబు గతంలో హైటెక్ సిటీ వంటి నగరాలను అభివృద్ధి చేశారని తద్వారా ఎన్నో వేల కోట్ల టర్నోవర్ జరిగి వేల మందికి ఉద్యోగ, ఉపాధి కలిగిందన్నారు. మాజీ సీఎం జగన్ పెట్టుబడులు పెట్టించేందుకు ఆసక్తి కనబరచలేదని, దీంతో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయామన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి తిరిగి ప్రాణం పోసేలా వ్యవస్థలను పునరుద్ధరించేందుకు లక్ష కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ కూటమి ప్రభుత్వం రూపొందించింది అన్నారు. 65 వేల ఎకరాల్లో 217 కిలోమీటర్లకు 8 లేన్ వెడల్పు, 52 రోడ్లపై 8 వేల కోట్లు పెట్టి రాజధాని అనుసంధాన రహదారులవైపు పరుగులు తీస్తోందన్నారు. రాజధాని అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ అభినందనీయమన్నారు. రాజధానిలో పునర్నిర్మాణ పనులకు రూ.48 వేల కోట్ల వ్యయంతో ప్రణాళికలు రూపొందించార ని తెలిపారు. ప్రాధమికంగా, మొదటి దశలో 15 వేల కోట్ల నిధులు మంజూరు కాగా జాతీయ జర్మనీ డెవలప్‌మెంట్ బ్యాంకు సహకారంతో 5 వేల కోట్ల నిధులు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా రాజధాని నిర్మాణంలో 52 రోడ్ల విస్తరణ పనులు మొదలవడం హర్షించదగ్గ విషయమన్నారు. మాజీ సీఎం జగన్ హయాంలో రాజధానికి కులముద్ర వేసి నిర్వీర్యం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో నిర్మించిన అసెంబ్లీ సచివాలయంలో కూర్చుని జగన్ తప్పుడు ప్రచారం చేసేవారన్నారు. ఈరోజు ప్రధాని మోదీ అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని నవీన్ తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత రాజధాని నిర్మించే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని నవీన్ ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాంద్రంగి రాంబాబు, పైడిపాల సూరిబాబు, బస్వా చిన్నబాబు, సర్పంచులు బుసాల విష్ణుమూర్తి, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, బొదిరెడ్ల సుబ్బారావు, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ కి ఆర్డినెన్స్ తీసుకొని రావాలి..

ఎన్నికలహామీని విస్మరించిన ముఖ్యమంత్రి తీరు దారుణం.

ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం..



**పోలవరం,మే 2, మనం న్యూస్ :** రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక డీఎస్సీ కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఆదివాసీ యువతకు న్యాయం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ లో ఏజెన్సీ ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రత్యేక డి ఎస్ సి ప్రకటించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ సంఘాలు చేపట్టిన మన్యం బంద్ ను మండలంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏటిగట్టు సెంటర్ వద్ద మానవహారం,నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసననుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ చంద్రబాబు పాడేరు ఎన్నికల సభలో జి ఓ నెం 3కు చట్టభద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని విస్మరించడం తీరమైన దారుణమైందన్నారు.జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దుచేసి నేటిక ఐదు సంవత్సరాలు కావస్తున్న పునర్ధరణకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయలేదని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వ అడుగులకు మడుగులు ఎత్తుతున్న కూటమి ప్రభుత్వం కూడా ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ ఆదివాసులకు తీవ్రమైన నిరాశకు గురి చేసిందన్నారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ కై ప్రత్యేకమైన చర్య తీసుకుంటున్నట్లు ప్రకటనలకు పరిమితం అయ్యిందని విమర్శించారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణ చేస్తామని ఎన్నికల హామీ నీటి మీద రాతలుగా మిగిలాయని అన్నారు. ముఖ్యమంత్రి మాటలకు ప్రకటనలకు నేటి డిఎస్సి నోటిఫికేషన్ అందుకు భిన్నంగా ఉందని అన్నారు. ప్రభుత్వం మెగా డీఎస్సీలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 10 35 పోస్టులకు గాను ఎస్టీలకు కేవలం 61 మాత్రమే కేటాయించారన్నారు. ఈ ప్రకటన ఆదివాసి యువతకి ఉపాధి కల్పించేలా లేదని, ప్రభుత్వం అన్యాయానికి పరాకాష్టగా మారిందని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బొరగం భూచంద్రరావు మాట్లాడుతూ ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ అమలు కోసం నిరుద్యోగ యువత ఆదివాసి గిరిజన ప్రజా సంఘాలతో పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.చలపతి, పాండవులు,కె.పోసి రత్నం, ఎస్.సాయి కృష్ణ,డి.లక్ష్మి టి.లక్ష్మి, జి.కృష్ణ,కె. బాలరాజు, జయలక్ష్మి,ఏ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# కిశోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాల ప్రణాళిక ప్రారంభోత్సవం



**కాట్రేనికోన మే 2, మనం న్యూస్ :** సీడీపీవో ఐ. విమల ఆధ్వర్యంలో పల్లంకుర్రు అంగన్వాడీ సెంటర్ నందు పల్లంకుర్రు సచివాలయంకు సంబంధించిన కిశోరి బాలికలకు "కిశోరి వికాసం" వేసవి శిక్షణా కార్యక్రమాల ప్రణాళిక ప్రారంభోత్సవం కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమం లో సూపర్‌వైజర్ కుమారి లంకే వెంకట రమణి కిశోరి బాలికలకు పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, బాల్య వివాహాలు చేసుకుంటే జరిగే దుష్ప్రభావాలు గురించి విపులం గా వివరించటమైనది.కార్యక్రమానికి సర్పంచ్ నాతి అలివేణి విచ్చేసి కార్యక్రమం ఆవశ్యకత ను తెలియజేసారు అనంతరం కిశోరి వికాసం కొరకు ర్యాలీ నిర్వహించటమైనది. కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ, హెల్త్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, అత్యధిక సంఖ్యలో కిశోరి బాలికలు హాజరైనారు.

# కిశోర వికాసం శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి..





**ఆలమూరు మే 02 మనం న్యూస్ :** ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్న కిషోర బాలికా వికాసం 2 వేసవి శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ ఎన్ నాగలక్ష్మి అన్నారు. ఆమె ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన ఆలమూరులో గ్రామ సచివాలయం వద్ద కిషోర వికాసం వేసవి శిక్షణా తరగతులను ప్రారంభించి, గ్రామ కమిటీల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, టిడిపి నాయకులు ఈదల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, సలాది నాగేశ్వరరావు, ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ రాజు పాల్గొని మాట్లాడారు. నేటి నుండి జూన్ 10 తేది వరకు మండలంలో ఆయా సచివాలయాల పరిధిలో ఈ తరగతులు నిర్వహిస్తా మన్నారు. 15 నుంచి 18 సంవత్సరాల కిషోర బాలికలను గుర్తించి ఐదు నుండి 20 మంది పిల్లల వరకు ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి వాళ్లకు ప్రతి మంగళ, శుక్ర వారాలలో సమావేశం ఏర్పాటు చేసి మహిళా అక్రమ రవాణా, ఆరోగ్య సమస్యలు నివారణ, బాల్య వివాహాలు వల్ల నష్టాలు, రక్తహీనతకు తీసుకోవలసిన జాగ్రత్తలు, నెలసరి సమయంలో పాటించవలసిన వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకోవలసిన పోషకాహారం తదితర విషయాలపై గ్రామంలో ఉన్న మహిళా పోలీస్, ఏఎన్ఎం, ఆశ, అంగనవాడి టీచర్, విఒఎల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళా పోలీసులు, వివోఏలు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తో ఐబీఎం భాగస్వామ్యం

**గాంధీనగర్ మే 2, మనం న్యూస్:** ప్రస్తుతం రాష్ట్ర రాజధాని నగరం అమరావతిలో నిర్మించబడుతోన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్వాంటం వ్యాలీ టెక్ పార్క్‌లో భాగంగా భారతదేశ క్వాంటం కంప్యూటింగ్ పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడానికి ఐబిఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఈ టెక్ పార్క్ భారతదేశంలో అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ అయిన 156-క్యు బిట్ హెరాన్ క్వాంటం ప్రాసెసర్‌తో ఐబిఎం క్వాంటం సిస్టమ్ టూ ఇన్‌స్టాలేషన్ ద్వారా నడుపబడుతుంది. భారత పరిశ్రమ, విద్యారంగం దేశంలోని అత్యంత సవాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో సహాయపడే అల్గారిథమ్‌లు, అప్లికేషన్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ఐబిఎంతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశ క్వాంటం పర్యావరణ వ్యవస్థ అభివృద్ధిని వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఐబిఎం, టిసిఎస్ భావిస్తున్నాయి.

# పలువురిని పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను





**జగ్గయ్యపేట మే 2 మనం న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను శుక్రవారం పలువురిని పరామర్శించారు. జగ్గయ్యపేట పట్టణం, 3వ వార్డు కౌన్సిలర్ కాశీ వెంకట కిషోర్ తండ్రి వెంకట సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకుని వారి స్వగృహమునకు వెళ్ళి పరామర్శించారు. రామచంద్రునిపేటకి చెందిన మద్దుల గోపి తల్లి అనారోగ్య కారణములతో ఇటీవల హాస్పిటల్ నందు చికిత్స పొంది, ఇంటికి వచ్చారన్న విషయాన్ని తెలుసుకుని జగ్గయ్యపేట పట్టణంలోని వారి కుమార్తె స్వగృహమునకు వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, రామచంద్రునిపేట సర్పంచ్ మద్దుల రామకృష్ణ, కాకర్ల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కలిదిండిలో ముగిసిన రాష్ట్రస్థాయి కర్ర సాము పోటీలు




**కలిదిండి,మే 2, మనం ప్రతినిధి :** ఎస్ వి ఆర్ కె రాష్ట్ర స్థాయి కర్ర సాము పోటీలు కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ పోటీల్లో వైజాగ్, శ్రీకాకుళం, కాకినాడ,ఎన్టీఆర్, కృష్ణ, గుంటూరు, అనంతపురం, బాపట్ల, ఏలూరు జిల్లాల నుండి 250 కి పైగా క్రీడాకారులు కర్రసాము పోటీలలో పాల్గొన్నారు. మొదటి బహుమతి 20,000 /- వడ్డీ బ్రహ్మానంద రావు, ద్వితీయ బహుమతి 15000 /- సానా. వెంకట రామారావు,తృతీయ బహుమతి 10000 /- పన్నాస పూర్ణచంద్రరావు ( కాళ్లపాలెం బుజ్జి ),నాలుగో బహుమతి 5000/- జాస్తి వెంకట సత్యనారాయణ ( బొంబాయి చంటి ), ప్రైజ్ అమౌంట్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ త్రివేణి, పన్నాస పూర్ణచంద్రరావు, అలియాస్ కాళ్లపాలెం బుజ్జి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షులు లంక రత్న రావు,టిడిపి నాయకులు జక్కుల విజయ్, పడమటిపాలెం సర్పంచ్ సాన మీనా సరస్వతి,కరెస్పాండెంట్ సానా వెంకట రామారావు, కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చైర్మన్ కోన కేశవ రావు ,ప్రిన్సిపల్ కొండేటి జయ పాండు రంగా రావు హాజరు పాల్గొన్నారు. అత్యంత ఆసక్తికరంగా సాగిన ఈ పోటీలలో ఎన్టీఆర్ జిల్లాకు మొదటి బహుమతి 20000/- ఏలూరు జిల్లా కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి 15000/- శ్రీకాకుళం జిల్లాకు జిల్లా విద్యార్థులకు తృతీయ బహుమతిగా 10,000 /-గుంటూరు జిల్లా విద్యార్థులకు నాలుగో బహుమతిగా 5000 /-రూపాయలు గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కర్ర సాము ప్రెసిడెంట్ సానా మీనా సరస్వతి మరియు సెక్రెటరీ ఏ మధు బాబు, పోటీల్లో పాల్గొని బహుమతి గెలుపు పొందిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ ప్రశంస పత్రాలు మరియు నగదు బహుమతులు అందజేశారు. ఇటువంటి కార్యక్రమాలు కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో నిర్మించుట ద్వారా విద్యార్థులకు క్రీడా స్ఫూర్తి వైపు ఆసక్తి పెంచుకోవడం తో పాటు వారి మానసిక మరియు శారీరిక ఎదుగుదలకు ఈ కార్యక్రమము ఎంతగానో దోహదపడ్డాయని కొనియాడారు.

## ఘనంగా జరిగిన సామాజికవేత్త యనమదల రమేష్ జన్మదిన వేడుకలు





**హనుమాన్ జంక్షన్ : మే 2 మనం న్యూస్ :** ప్రముఖ సామాజికవేత్త , హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, లయన్ యనమదల రమేష్ పుట్టినరోజు వేడుకలు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ బస్ స్టాండ్ సెంటర్ వద్ద కేక్ కోసి చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా బస్ స్టాండ్ ఎదుట రమేష్ మిత్ర బృందం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రంను కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రారంభించారు. అనంతరం ఆశాజ్యోతి హ్యాండీ క్యాప్డ్ వెల్ఫెయిర్ సొసైటీ నందు మానసిక దివ్యాంగులకు మరియు గన్నవరం లోని అమ్మ చిల్డ్రన్ హోమ్ లో అనాధ బాలలకు మరియు వెల్దిపాడు లోని బి.కె.ఆర్ ఓల్డ్ ఏజ్ హోమ్ లోని వృద్దులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, యలమంచిలి శ్రీరామచంద్ర మూర్తి, హనుమంతు నాగేశ్వరరావు,దావులూరి భగవాన్,కంటిపూడి పుల్లయ్య చౌదరి, మైనేని శోభన్ బాబు,రాపర్ల శ్యామ్, పర్వతనేని ప్రసాద్, దమ్ములపాటి హరిబాబు,యనమదల సురేష్, కటకం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## నిడదవోలు నియోజకవర్గ రహదారులకు మోక్షం

- మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నిడదవోలు నియోజకవర్గ రోడ్ల మరమ్మత్తులకు రూ.5.10 కోట్లు విడుదల
- ఎర్రచెరువు - పి. వేమవరం, వడ్లూరు - తీపర్రు, తీతలి - మునిపల్లి రోడ్లకు మరమ్మత్తులు షురూ
- యుద్ధ ప్రాతిపదికన ఇక రోడ్లు బాగుపడతాయ్ అని తెలిపిన మంత్రి దుర్గేష్
- నియోజకవర్గ ప్రజల తరపున సీఎం, డిప్యూటీ సీఎం, ఆర్ అండ్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దుర్గేష్



**నిడదవోలు మే 2 మనం న్యూస్ :** ఏపీలో రహదారుల మరమ్మతులకు నాబార్డు క్రింద నిధులు విడుదల చేసిన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గానికి సంబంధించిన 3 ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులకు రూ. 5.10 కోట్లు విడుదలయ్యాయి. వియత్నాం పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ ఈ విషయాన్ని ధృవీకరించారు. అందులో భాగంగా ఎర్రచెరువు - పి. వేమవరం రహదారి మరమ్మత్తుకు సంబంధించి 3.607 కి.మీల కు గానూ రూ.126 లక్షలు, వడ్లూరు - తీపర్రు రోడ్డుకు సంబంధించి 8.50 కి.మీ రహదారి మరమ్మత్తులకు రూ.324 లక్షలు మంజూరు అయ్యాయి. అదే విధంగా తీతలి - మునిపల్లి రోడ్డులో 0.40 కి.మీల మరమ్మత్తులకు రూ.60 లక్షలు మంజూరు అయినట్లు మంత్రి దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంతలు లేని రహదారులే లక్ష్యంగా రోడ్లకు మరమ్మతులు చేపట్టేందుకు నిధులు విడుదల చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోని కారణంగా అధ్వాన్నంగా తయారయ్యాయని, ఇక యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు చేపడతామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. త్వరలోనే నిడదవోలు నియోజకవర్గంలో మరిన్ని రోడ్లకు మహర్దశ వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## వాటర్ యాపిల్స్‌ను అంత తేలిగ్గా తీసుకోకండి.. వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



వాటర్ యాపిల్.. దీన్నే రోజ్ యాపిల్ లేదా వ్యాక్స్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఒకప్పుడు ఇవి కేవలం విదేశాల నుంచి మాత్రమే దిగుమతి అయ్యేవి. కానీ ఇప్పుడు మన దగ్గర కూడా ఈ పండ్లను పండిస్తున్నారు. వాటర్ యాపిల్ పేరుకు తగినట్లుగానే 90 శాతం మేర నీటిని కలిగి ఉంటుంది. ఇవి పండనప్పుడు ఆకుపచ్చగా, బాగా పండినవి పింక్ రంగులో ఉంటాయి. ఈ పండ్లు కాస్త చప్పగా ఉంటాయి. కానీ ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరానికి నీరు లభించడమే కాదు, అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌ను కూడా పొందవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని వేడి తగ్గిపోతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

వాటర్ యాపిల్‌లో విటమిన్లు సి, ఎ, ఇ, బి1, బి2, బి3 సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్ కూడా అధికంగా లభిస్తాయి. వాటర్ యాపిల్స్‌లో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది తెల్ల రక్త కణాలు పెరిగేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. వాటర్ యాపిల్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. ప్రీ బయోటిక్ ఆహారంగా ఈ పండ్లు పనిచేస్తాయి. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చూస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థలో ఆహారం కూడా సులభంగా కదులుతుంది. అలాగే మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

డయాబెటిస్ ఉన్నవారికి వాటర్ యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అంత త్వరగా పెరగవు. ఈ పండ్లలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు తరచూ వాటర్ యాపిల్స్‌ను తింటే ఫలితం ఉంటుంది. అలాగే వాటర్ యాపిల్స్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కొవ్వు ఉండదు. సోడియం కూడా ఉండదు. ఫైబర్, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. హార్ట్ ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. వాటర్ యాపిల్స్‌లో ఉండే నియాసిన్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించేందుకు పనిచేస్తుంది. అందువల్ల ఈ పండ్లను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**క్యాన్సర్ రాకుండా..**

వాటర్ యాపిల్స్ లో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. వాటర్ యాపిల్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి చర్మానికి సూర్య కిరణాల వల్ల జరిగే నష్టాన్ని నివారిస్తాయి.

కాలుష్య కారకాలు, ఫ్రీ ర్యాడికల్స్ వల్ల చర్మానికి కలిగే హాని తగ్గుతుంది. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల ప్రారంభ దశలో ఉండే క్యాన్సర్‌ను సులభంగా తగ్గించవచ్చని పరిశోధకులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

ఇలా వాటర్ యాపిల్స్‌ను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ఆహారం తినాలనిపించడం లేదా..? ఈ చిట్కాలను పాటిస్తే ఆకలి పెరుగుతుంది..!

%ఎబఅస్త్రవతీ% ఎ తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే ఎవరికైనా సరే అజీర్తి సమస్య ఏర్పడుతుంది. దీంతో కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ సమస్యలు ఒకదాని తరువాత ఒకటి వస్తుంటాయి. ఇవన్నీ మనల్ని మరింత ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. ఈ క్రమంలో ఆకలి కూడా సరిగ్గా అవదు. ఏ ఆహారం కూడా తినాలనిపించదు. అయితే అజీర్తి సమస్య ఏర్పడేందుకు కేవలం ఆహారం మాత్రమే కాదు, ఇంకా పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. అతిగా ఆహారం తినడం, కొవ్వులు, కారం, మసాలాలు ఉండే ఆహారాలను అధికంగా తినడం, రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, మద్యం సేవించడం, చాక్లెట్లను తినడం, శీతల పానీయాలను అధికంగా తాగడం, ఫైబర్ ఉండే ఆహారాలను ఎక్కువగా తినడం వంటి కారణాల వల్ల చాలా మందిలో అజీర్తి ఏర్పడుతుంది. దీంతో ఆకలి కూడా తగ్గిపోతుంది.

కారణాలు ఇవే..

ఒత్తిడి అధికంగా ఉండడం, ఆందోళన పడడం, పొగ తాగడం, తిన్న వెంటనే పడుకుని నిద్రించడం, పెయిన్ కిల్లర్లను ఎక్కువగా వాడడం, పొట్టలో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడడం వల్ల కూడా ఈ సమస్యలు వస్తుంటాయి. అయితే అజీర్తి తగ్గేందుకు, ఆకలి పెరిగేందుకు పలు చిట్కాలను, సూచనలను పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా తినే ఆహారం విషయంలో జాగ్రత్తలను పాటించాలి. తక్కువ మొత్తంలో ఆహారాన్ని ఎక్కువ సార్లు తినాలి. దీంతో పొట్ట ఎల్లప్పుడూ లైట్‌గా ఉంటుంది. అజీర్తి రాకుండా ఉంటుంది. ఆకలి కూడా పెరుగుతుంది. అలాగే ఆహారాన్ని నెమ్మదిగా తినడం అలవాటు చేసుకోవాలి. దీంతో జీర్ణ వ్యవస్థపై నెగెటివ్ ప్రభావం పడకుండా ఉంటుంది.

**ఆహారం మార్చాలి..**

కారం, మసాలాలు ఉండే ఆహారాలను తినడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. కొవ్వు ఉండే ఆహారాలను తినే విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. ఈ ఆహారాలను అధికంగా తింటే జీర్ణ వ్యవస్థపై నెగెటివ్ ప్రభావం పడుతుంది. అలాగే నీళ్లను అధికంగా తాగాలి. సరైన మోతాదులో నీళ్లను తాగకపోయినా కూడా తిన్న ఆహారం సులభంగా జీర్ణం కాదు. కనుక నీళ్లను తగు మోతాదులో తాగడం కూడా అవసరమే. అలాగే ప్రో బయోటిక్ ఆహారాలు అయిన పెరుగు, మజ్జిగను అధికంగా తీసుకోవాలి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. అజీర్తి ఏర్పడకుండా చూస్తాయి. ఆకలిని పెంచుతాయి. రోజూ భోజనం చేయడానికి ముందు 1 టీస్పూన్ మోతాదులో అల్లం రసం సేవిస్తుండాలి. ఇది ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆకలిని పెంచుతుంది.

**ఈ చిట్కాలను పాటించండి..**

పుదీనా ఆకులను నేరుగా అలాగే నమిలి తినవచ్చు. లేదా పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. బేకింగ్ సోడాను నీటిలో కలిపి తాగుతున్నా రూడా ఈ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. అజీర్తిని తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ నీటిలో అర టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి తాగుతుంటే ఫలితం ఉంటుంది. భోజనం చేసిన అనంతరం గుప్పెడు సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలి తింటుండాలి. అలాగే కలబంద గుజ్జు కూడా ఇందుకు పనిచేస్తుంది. ఉదయం పరగడుపునే కలబంద గుజ్జును 30 ఎంఎల్ మోతాదులో తీసుకోవాలి. ఈ విధంగా పలు చిట్కాలను, సూచనలను పాటిస్తే అజీర్తిని తగ్గించుకుని ఆకలిని పెంచుకోవచ్చు.

